భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

8, సెప్టెంబర్ 2026, మంగళవారం | భారత్ సమాచార్

# అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా పులిపిల్ల మృతి




భారత్ సమాచార్, ప్రకాశం జిల్లా: గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలం తురిమెళ్ల అటవీ శాఖ పరిధిలోని బొల్లుపల్లి బీట్‌లో అనుమానాస్పదంగా పులిపిల్ల మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. అటవీ ప్రాంతంలో పులిపిల్ల మృతి చెందడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

మృతి చెందిన పులిపిల్లను అటవీ శాఖ అధికారులు పరిశీలించి అది మగ పులిపిల్లగా గుర్తించారు. అయితే పులిపిల్ల మృతికి గల కారణాలు మాత్రం ప్రస్తుతానికి స్పష్టంగా తెలియరాలేదు. అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంతో సహజ మరణమా, ఇతర కారణాల వల్ల మృతి చెందిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్‌టీసీఏ మార్గదర్శకాల ప్రకారం పోస్టుమార్టం

పులిపిల్ల కళేబరానికి ఎన్‌టీసీఏ (NTCA) మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా పులిపిల్ల మృతికి అసలు కారణం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. మృతికి సంబంధించిన కీలక ఆధారాలను అధికారులు సేకరిస్తున్నారు.

పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయిన అనంతరం పులిపిల్ల మృతి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అటవీ శాఖ అధికారులు వెల్లడించే అవకాశం ఉంది. ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి తదుపరి చర్యలు చేపడుతున్నారు.

© 2026 Bharath Samachar